# జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

ఏప్రియల్ - 2016 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


# నిజమైన స్నేహితుడు

**"నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును దుర్ధశలో అట్టివాడు సహోదరుడుగా ఉండును"**

**సామెతలు 17:17**

దావీదు కుమారుడైన సొలోమోను వ్రాసిన సామెతలు. సొలోమోను మంచిజ్ఞానం కలిగినవ్యక్తి ఈ జ్ఞానాన్ని దేవుడే అతనికి ప్రసాధించాడు. **"నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును, దుర్ధశలో అట్టివాడు సహోదరుడుగా ఉండును"** నిజమైన స్నేహితున్ని గురించిన మాటలను ఇక్కడ సొలోమోను ద్వారా పరిశుద్ధాత్మదేవుడు వ్రాసి ఉంచాడు. లోకములో చాలామంది స్నేహితులు ఉంటారు. ఒక నిజమైన స్నేహితుడు ఏవిధంగా ప్రేమిస్తాడు, ఏ విధంగా దుర్ధశలో, శ్రమల మధ్యలో ఆదరిస్తాడు అనే విషయాలను ఆ ఒక్క వచనంలోనే తెలుపబడినాయి. ఈ పత్రిక చదువుతున్న మీకు చిన్నవారైనా, పెద్దవారైనా, వృద్దులైనా ప్రతిఒక్కరికి ఎవరో ఒకరు తప్పక ఫ్రెండ్స్ ఉంటారు. నిజ స్నేహితుడు ఎలా ఉండాలి అతను చేసే కార్యాలు ఏమిటి? మోసపూరితమైన ఆలోచనలచేత స్నేహం చేసే అబద్ద స్నేహితులు ఎలా ఉ ంటారు? ఈ విషయాలన్ని కూడా సామెతలు చదవడం ద్వారా ప్రతిఒక్కరికి జ్ఞానోదయం కలుగుతుంది. సొలోమోను మహరాజు చాలా రిసెర్చ్ చేసాడు చేసిచేసి తన అనుభవపూర్వకంగా ఈ మాటలను వ్రాస్తున్నాడు. కవిత్వం వచ్చుకదా, పాండిత్యం వచ్చుకదా అని పెన్ను పేపర్ పట్టుకొని వ్రాసిన మాటలు కావు. తన స్వకీయజీవితములో ఏది అనుభవించాడో దానిని ఇలా గ్రంధములో వ్రాసిపెట్టాడు. చాలామంది వారి ఫ్రెండ్స్‌ని బట్టి చెడిపోతూ ఉంటారు. మనకు చాలా మందిఫ్రెండ్స్ ఉంటారు. ఈ రోజు నీ స్నేహితులు ఎలా ఉ న్నారు.? నీవు ఎవరితో స్నేహం చేస్తావో వారు దుర్మార్గులైతే, త్రాగుబోతులైతే, వ్యభిచారులుయైతే,

దొంగఅయితే లేదా మంచివాడైతే వారు ఎలా ఉంటే నీవు కూడా అలాగే మారిపోతావు. మంచి స్నేహితుడైతే మంచివానిగా మారిపోతావు. దేశదిమ్మరిగా తిరిగేవాడైతే దేశదిమ్మరిగా మారిపోతావు. ఈరోజు చాలామంది జీవితాల్లో ఫ్రెండ్స్ జోక్యం కలిగించుకొని, ఫ్రెండ్స్ చెప్పిన మాటలు విని వారి ఆలోచనలే తల్లిదండ్రుల వాక్కులుగా, దైవవాక్కులుగా భావించుకుని తమ జీవితాలను చేజేతులారా చెరుపుకున్నవారు ఈరోజు సమాజంలో లేకపోలేదు.

నిజమైన స్నేహితులు ఎవరు? ఈ రోజు సమాజంలో ఎలాంటివ్యక్తులు నీకు ఫ్రెండ్స్‌గా ఉన్నారు? ఎలాంటి ఫ్రెండ్స్‌తో సహవాసం చేస్తున్నావు? వారియొక్క ప్రభావం నీ కుటుంబం మీద నీ పిల్లలమీద పడుతుంది అనే విషయాన్ని ఒకసారి గమనించాలి. చిన్నవారైనా పెద్దవారైనా నీ ఫ్రెండ్స్ ఎవరు అని అడిగితే వెంటనే చెప్తారు. స్కూల్‌కివెళ్ళేపిల్లల్ని అడిగినా 100 మందిలో తన ఫ్రెండ్స్ ఎవరో చెప్తారు. చిన్నపిల్లలుమొదలుకొని అందరికి ఎవరో ఒకరు ఫ్రెండ్స్ ఉంటారు. నీ జీవితములో ఎంతమంది ఫ్రెండ్స్ మారారో ఒక్కసారి నీవు ఆలోచించు. ఎంతో మంది నీ జీవితంలోనుండి వెళ్లిపోయారు. వారు వారి పనులనుబట్టి ప్రాంతాలకు వెళ్లిపోయి ఉండవచ్చు. కొందరు నిన్ను మరచిపోయి ఉండవచ్చు. నీవే కొందరిని విడిచి ఉండవచ్చు. ప్రస్తుతం నీకు ఒక క్రొత్త స్నేహితుడు ఉన్నాడు. స్నేహితులు లేకుండా ఎవరు ఉండరు. రోజుకు ఒక్కసారో లేదా 3రోజులకు ఒక్కసారి కనీసం వారానికి ఒక్కసారియైనా వారిని పలకరిస్తూ వుండవచ్చు. స్నేహితులను కలిగియుండడం తప్పేమి కాదు. కాని స్నేహితులు త్రాగుబోతులా, సినీమాలు చూసేవారా? పేకాట ఆడేవారా? వ్యభిచారులా ? కుటుంబాలను పాడుచేసేవారా? నీ స్నేహితులు చెడు అలవాట్లకు బానిసలైయున్నవారా? నీ స్నేహితులు చక్కగా చదువుకునేవారా? మంచి ర్యాంక్‌సంపాదించేవారా? వారు తల్లిదండ్రులకు లోబడేవారా? వారు పరిశుద్ధులేనా అనే విషయాన్ని నీవు బాగుగా ఆలోచించాలి.

ఒక ఇద్దరు స్నేహితులు కలిసి మంచివ్యాపారాన్ని మొదలుపెట్టారు. వ్యాపారంలో లాభం వచ్చింది. ఇంకో స్నేహితుడు లాభం రావడం, అతనిదగ్గర చెక్‌పవర్ ఉండడం, తర్వాత బ్యాంక్ ట్రాన్సక్షన్ అతను చేయడం ద్వారా అతను మెల్లిమెల్లిగా వ్యాపారంలో వచ్చిన లాభాన్ని గుర్రపు పందాలకు పెట్టడం ప్రారంభించాడు. మొదటిసారిగా 20లక్షలవరకు లాభాన్ని సంపాదించాడు.అలా గుర్రపు పందాలయొక్క వ్యాపారంలో తన స్నేహితునికి చెప్పకుండానే వారి కంపనీ నుండి డబ్బులు ఖర్చుచేసి పందాలు కాసాడు. ఈ ఫ్రెండ్ అనుకుంటున్నాడు ఎక్కడో డబ్బును పొదుపు చేస్తున్నాడనుకొని, ఏమిచేసిన కంపెని లాభం కోసమే నా స్నేహితుడు చేస్తాడని అతను నమ్మాడు కాని ఇతను గుర్రపు పందాలుకాస్తూ డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తుండగా గుర్రపు పందాలలో ఓటమిపాలు అవుతూ ఉన్నాడు. తీరా పరిస్థితి బ్యాంక్‌లో ఉన్న డబ్బు అంతా అయిపోగా ఇంకా ఎక్కువ లోన్స్‌ను తీసుకొని ఆ డబ్బునుకూడా

గుర్రపుపందాలలో పెట్టి నష్టపోయాడు. చివరికి కంపనీకి ఉన్నలారీలను, వారియొక్క భవనాలను బ్యాంక్‌వారు సీల్ చేసారు. సీల్ చేసేంతవరకు ఇంకొక ఫ్రెండ్‌కి తెలియదు తన స్నేహితుడు చేసిన మోసం. ఏమిటి అని అడిగితే నీ స్నేహితుడు బ్యాంక్‌లో అప్పులు చేసాడని అధికారులు, బ్యాంక్‌వారు చెప్పారు. కంపనీయొక్క వాహనాలు భవనాలు వారి ఇల్లను అధికారులు స్వాధీనంచేసుకున్నారు చివరికి రెండుకుటుంబాలు రోడ్డుమీదకివచ్చాయి. పందాలుకాసే స్నేహితుడు చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంకో స్నేహితుని బ్రతుకు రోడ్డుపైకి వచ్చింది.

చూడండి స్నేహితులు ఎలా వారి జీవితాలను పాడుచేసుకున్నారు? ఈరోజు నీ ఫ్రెండ్స్ ఎలా ఉన్నారో ఆలోచించు! "నిజమైన సేనహితుడు విడువక ప్రేమించును దుర్దశలో అట్టివాడు సహోదరునిగా ఉండును ". నీ స్నేహితులు అలాంటివారేనా? నిన్ను ధైర్యపరిచే స్నేహితులేనా? నీకు ఆరోగ్యం బాగులేని స్థితిలోఉన్నప్పుడు నీకు పరిచర్య చేసే స్నేహితులేనా? ఎలాంటివారు నీ స్నేహితులు? ఏదిఏమైనా ఈలోకంలో ఎంతమంచి ఫ్రెండ్స్ నీకు ఉన్న అసలైన సమయానికి చేయి విడిచిపెడ్తారు. కొంతమంది ఫ్రెండ్స్ హృదయంలో స్థానాన్ని సంపాదించుకుంటారు. కొంతమంది హృదయములో స్థానాన్ని కోల్పోతారు. ఇలా హృదయంలో ఎవరికో ఒకరికి స్థానాన్ని ఇస్తూ ఉంటారు. ఏది ఇచ్చినా ఫ్రెండ్స్ సహకరిస్తే సహకరిస్తారు లేకపోతేలేదు. కొంతమంది స్నేహితులకొరకు ప్రాణాలుకూడా ఇచ్చినవారు ఉన్నారు. లోకంలో ఏ స్నేహితుడు ఉన్నా లేకపోయినా వారంతా సాధారణ మనుష్యులే. పరిశుద్ధగ్రంథంలో ఒక అద్భుతమైన విషయాన్ని జ్ఞాపకం చేసుకుందాము.

ఒక భక్తుడు ఉన్నాడు ఆభక్తునికి ఒక స్నేహితుడు ఉన్నాడు.

**"నీ స్నేహితుడైన అబ్రహాముయొక్క సంతతికి దీనిని శాశ్వతముగా నిచ్చిన మా దేవుడవు నీవే" 2 దిన 20:7**

ఈ మాటను యెహోషాపాతు రాజు పలుకుతున్నాడు. ఇక్కడ అబ్రహాము యొక్క స్నేహితుడు ఎవరు? దేవునికి స్నేహితుడు ఎవరు? అబ్రహాము స్నేహితుడు దేవాతిదేవుడు. సృష్టికర్తయైన దేవునికి స్నేహితుడు అబ్రహాము ఇది ఎంత ఆశ్చర్యకరమైన విషయము! దేవుడు ఈ భూమిమీద నాకు మంచి ఫ్రెండ్ దొరుకుతాడా? అని వెదికాడు. వెదికినప్పుడు అబ్రహాము దేవునికి కన్పించాడు. అబ్రహామే దేవునికి మంచి ఫ్రెండ్‌గా ఎందుకు ఉండాలి? నీవు ఎందుకు దేవునికి ఫ్రెండ్‌గా ఉండకూడదు. ప్రభువు గుండెల్లోఉన్న బాధనంతా తన స్నేహితుడైనా అబ్రహాముకు చెప్పుచున్నాడు. అందుకే దేవుడు అబ్రహాముకు ఏ విషయమును దాచను అని అంటున్నాడు.

**అప్పుడు యెహోవా నేను చేయబోవు కార్యము అబ్రహామునకు దాచెదనా? ఆది 18:17**

ఏది దాచకుండా దేవుడు అబ్రహాముకు అన్నివిషయాలు తెలియజేస్తున్నాడు. దేవుడు అబ్రహామును తన కుమారున్ని బలిగా ఇవ్వమని చెప్పిన సమయములో శారాకు ఈ విషయం చెప్పలేదు. అబ్రహాము బెస్ట్ ఫ్రెండ్ దేవుడు అడిగాడు నీ కుమారున్ని మోరియా పర్వతంమీద

బలిగా అర్పించుమని. అంతే శారాకు ఈవిషయమేమి చెప్పకుండా కుమారున్ని బలిపీఠాన్ని ఎక్కించాడు అబ్రహాము. చూడండి దేవునికి అబ్రహామునకు ఎంతమంచి స్నేహం ఉన్నదో గమనించారా? నిన్ను ఆశీర్వదించి నీ బ్రతుకును విప్లవాత్మకంగా మార్చి, నీ మారా అనుభవాలను మధురంగా మార్చి నీ కన్నీరును తుడిచి సమాజంలో సంఘంలో ఉన్నత స్థితికి హెచ్చించే దేవుడే నీకు నిజమైన స్నేహితునిగా ఉండాలి. ఎవడో త్రాగుబోతును, సినీమాలు చూసేవాన్ని, భూతులు మాట్లాడేవాన్ని, తల్లిదండ్రులను బాధపెట్టేవాన్ని, ఇష్టంవచ్చినట్లుగా డబ్బులు ఖర్చు చేసేవాన్ని దేశదిమ్మరిగా ఇల్లువదిలి తిరుగుతున్నవాన్ని ఫ్రెండ్‌గా చేసుకొని నీవు ఏమి సాధిస్తావు? వాడు బాగుపడడు నిన్ను బాగుపడనివ్వడు. అబ్రహాము దేవునికి స్నేహితునిగా ఉన్నాడు. దేవుడు అబ్రహాముకు స్నేహితునిగా ఉన్నాడు. ఆ విధంగా దేవుని ప్రజలమైనమనము దేవునితో స్నేహం చేయాలి. ఎందుకో తెలుసా? ఆ స్నేహితుడు మనకొరకు తన ప్రాణాన్నిపెట్టాడు. నీ స్నేహితులు నీ కొరకు ప్రాణంపెట్టారా? రక్తం కార్చారా? నీకు ధైర్యంచెప్పారా? బలపరిచారా? ఆదరించారా? ఇంకా ఈ దినాలలో చూస్తే చాలామంది స్నేహితులు నమ్మకద్రోహం చేసేవారున్నారు.

గడచినదినాల్లో పేపర్‌లో న్యూస్ ఇలా వచ్చింది. ఫేస్‌బుక్‌లో 20రోజుల్లోనే స్నేహంచేసి, అతను హర్యానానుండి బెంగళూరుకి వచ్చి ఆమెను చంపి వెళ్ళాడు. ఎవరుపడితే వారు స్నేహితులు కాదు. ఫ్రెండ్స్ ఎలా ఉండాలి? ఎవడో రౌడి ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్‌రిక్వెస్ట్ పంపించాడు. ఆమె భర్త చనిపోయాడు. అతనితో స్నేహం చేసింది. అతను చాటింగ్‌చేసి మొత్తానికి చెప్పిచేయకుండా బెంగుళూర్‌కివచ్చాడు. వాచ్‌మెన్ లోనికి రానియ్యకపోయినా, ఈమె అతనికి చెప్పి లోపలికి రానిచ్చింది. వచ్చాడు ఆమెను చంపేసాడు.

కొంతమందికి ఎప్పుడు చూసినా వారికి వీరికి ఫ్రెండ్ రిక్వెస్ట్‌పంపించడం, ఇదే రోగం ఉంటుంది ఏ పనిపాట ఉండదు. ఎప్పుడుచూసినా చాటింగ్ చేయడం, ఎప్పుడుచూసినా వాట్సప్‌లు, ఫేస్‌బుక్‌లు ఇవేపనులు చేస్తుంటారు. నీ ప్రాణంతీసి, నీ బ్రతుకును పాడుచేసి, నిన్ను బజారుకు ఈడ్చే స్నేహితులు, నీ డబ్బులు ఆశించే స్నేహితులు నిన్ను మభ్యపెట్టి పాడుచేసేవారు ఈలోకంలో 90% ఉన్నారు. ఎవరోఒకరు మంచి స్నేహితులు కన్పిస్తారు.

మనమూలపితరులు ప్రభువుతో స్నేహం చేసారు. అందుకే ప్రభువు వారి కుటుంబాలను ఆశీర్వదించాడు. ఎన్నికలేనివారిని ఎన్నికగలవ్యక్తులుగా దేవుడు చేసాడు. కారణం ప్రభువుతో స్నేహం చేసినందువలన అబ్రహాముకు దేవుడు స్నేహితుడు కాబట్టి అబ్రహాముయొక్క వంశపువారు దీవించబడినారు. అబ్రహాముకు దేవుడు స్నేహితుడు అయినప్పుడు నాకు ఎందుకు దేవుడు ఫ్రెండ్ కాకూడదు? అని సవాలుగా తీసుకొని దేవునికి ఫ్రెండ్‌రిక్వెస్ట్ పంపండి. మరి ప్రభువుతో చాటింగ్ చేయడానికి ఫేస్‌బుక్, వాట్సాప్‌లు ఏమిలేవు. ఒకే ఒక్క మార్గము ఉంది అదే "నీవు నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును.(యిర్మీయా 33:3)" మనకు

దేవునికి మధ్యలో స్నేహబంధం కలిగించేదే ప్రార్థన. మొట్టువెట్టుం ది ఉత్తరం వస్తుంది. దేవునికి మంచి స్నేహితులుగా మారి ఆయనతో సంబంధం కలిగియుండాలంటే నీవు ప్రార్థన పరుడవు ప్రార్థన పరురాలవై యుండాలి. నీ ప్రార్థనే దేవునికి రిక్వెస్ట్‌గా మారుతుంది. నీ ప్రార్థన దేవుని సన్నిధికి వెళ్తుతుంది. నీ రిక్వెస్ట్‌ని ఆయన చూచినప్పుడు వెనువెంటనే నీకు జవాబు ఇస్తాడు. దీవెనకరమైన వ్యక్తిగా నిన్ను మారుస్తాడు. వెంటనే మోకరించి ప్రార్థన ద్వారా  ఫ్రెండ్ రిక్వెస్ట్ దేవునికి పంపించు.

**"మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను" నిర్గమ 33:10.**

ఈ మాట మోషేగురించి వ్రాయబడి ఉంది. దేవుడు ఈ భూమిమీద ఒకవ్యక్తితో ముఖాముఖిగా మాట్లాడాడు. ముఖాముఖిగా మాట్లాడిన అనుభవం మోషేకుమాత్రమే ఉంది. దేవునితో ముఖాముఖిగా మాట్లాడిన అనుభవము ఏ మనుష్యునికి లేదు. ప్రభువు మాట్లాడడానికి దూతను పంపిస్తాడు, మిఖాయేలు దూతను, గాబ్రియేలు దూతలను, ఇంకా మహాదూతలను పంపిస్తాడుకాని నేరుగావచ్చి ముఖాముఖిగా మాట్లాడే అనుభవం ఎవరికి లేదు. కాని ఈ అనుభవాన్ని మోషే పొందుకున్నాడు.

స్నేహితులు మాట్లాడుతున్నప్పుడు ఎలా ఉంటుందంటే "ఏరా బాగున్నావా? మీ వారు బాగున్నారా?" అని భుజాలమీద చేతులు వేసికొని అన్యోన్యంగా మాట్లాడుకుంటారు. అదే బధువులైతే దూరంగా ఉండి, స్నేహితుని మీద చేతులు వేసినట్లుగా కాకుండా " అన్నగారు బాగున్నారా?" అని మాట్లాడతారు కాని స్నేహితునితో ఉన్నంత చనువుగా ఉండరు. స్నేహితులకు బంధువులకు చాలా వ్యత్యాసం ఉంటుంది. దేవుడే మోషేతో స్నేహం చేసాడు. మాట్లాడడానికి దేవునికి దేవదూతలు దగ్గరలేరా? మోషే దేవునితో ఎంత సంబంధంకలిగి స్నేహం చేసాడో ఆలోచించండి. మోషే ఫరోయింటిలో పెరిగాడు, గుర్రపుసవారి నేర్చినవాడు, వివిధరకాలైన విద్యలను అభ్యసించినవాడు, రాజభోగాన్ని అనుభవించినవాడు, మంచి అందచందాలు గలవాడు అన్నిరకాలైన విద్యలలో జ్ఞానప్రతిష్టలుకలిగి ఆరితేరినవాడు మోషే. తన జీవితంలో ఒకప్పుడు రాజుగా బ్రతికినవాడే తన హృదయములో వేరొకరికి స్థానాన్ని ఇచ్చినవాడే కాని వారినందరిని హృదయములోనుండి తీసివేసి తన హృదయంలో ప్రభువుకు మాత్రమే స్థానాన్ని ఇచ్చి ప్రభువుతో ముఖాముఖిగా మాట్లాడుతున్నాడు. ఈ లోకంలో ఎంతమంచి ఫ్రెండ్ ఉన్నా యేసయ్య స్నేహానికి ఎవరు సాటిరారు. **"అతనినోరు అతి మధురము. అతడు అతికాంక్షణీయుడు యెరూషలేము కుమార్తెలారా, ఇతడే నా ప్రియుడు ఇతడే నా స్నేహితుడు" పరమ 5:16.**

ఎవరు నిజమైన స్నేహితుడు? ప్రభువైన యేసుక్రీస్తు. నాకోసం ప్రాణం పెట్టిన ఇతడే నా ప్రాణ స్నేహితుడు. నా కోసం విజ్ఞాపణ చేస్తున్నవాడే నా స్నేహితుడు. నాకోసం తిరిగి రానైయున్న యేసుప్రభువే  నా స్నేహితుడు. ఈ గీతాన్ని ప్రియురాలు పాడుతుంది. సంఘమే పెళ్లి కుమార్తె

సంఘానికి ప్రియుడు యేసుప్రభువు. ప్రియురాలైన సంఘము ప్రియున్ని చూసి పాడవలసిన గీతం "ఇతడే నా ప్రాణస్నేహితుడు" ఈరోజు ప్రభువును నీ స్నేహితునిగా బావించుకొని జీవించగలుగుతున్నావా? ప్రభువు నీతో స్నేహం చేయాలని ఆశకలిగి యున్నాడు.

**" నేను మీకాజ్ఞాపించువాటిని చేసినయెడల, మీరు నా స్నేహితులైయుందురు". యోహాను 15:14**
ఆయన చెప్పినట్లు వాక్యానుసారంగా నడుచుకుంటే ఆయనకు స్నేహితులవుతాము.

**వ్యభిచారిణులారా, యీలోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. యాకోబు 4:4**

ఈలోకంలో ఎవరితో స్నేహం చేసావు? ఏమి ఉద్ధరించావు? ఏమి సాధించావు? ఎంతమంది నీ విశ్వాసాన్ని పాడుచేసారో నీకు తెలియదా? ఈలోక స్నేహం దేవునితో వైరమని మీరెరుగరా? లోకముతో స్నేహం చేయువాడు దేవునికి శత్రువగును. దేవునితో స్నేహం చేస్తావా? లేక ఈ లోకంతో స్నేహం చేస్తావా? ఈ ఇద్దరిలో ఎవరిని కోరుకుంటావు? నాకు లోక ఆచారాలు కావాలి, కులం కావాలి అని లోకంతో స్నేహం చేస్తే నీవు దేవునికి శత్రువగుతావు. దేవున్ని నీకు శత్రువుగా చేసుకుంటే నీ బ్రతుకులో ఏమిసాధిస్తావు? నీవు దేవునికి శత్రువైనతర్వాత ఒక్కరోజుకూడా నీవు నెమ్మదిగా బ్రతకలేవు. ఒక్కపూటకూడా నీ ముఖంలో నవ్వును చూడలేవు. కారణం దేవుడే నీకు శత్రువైపోయాడు. సర్వోన్నతుడైన దేవుని స్నేహంవద్దని లోకంలో త్రాగుబోతులు, వ్యభిచారులు, దొంగలు, నరహంతకులతో స్నేహం చేసినందువల్ల నీవు నష్టపోయావు. గనుక ఈలోకస్నేహాన్ని విడిచిపెట్టి ప్రభువును స్నేహితునిగా చేసుకో. క్షణబంగురమైన ఈలోకం, క్షణమాత్రము ఉండే సంతోషాలు స్నేహితులు మనకు అవసరంలేదు ప్రభువా, నీతోనే నేను నిబంధనచేసి నీ వైపే నా చేతులుచాపి నీతోనే నేను స్నేహం చేస్తాను అని తీర్మాణం చేసుకొంటావా?, లోకమంతా నీకు శత్రువులైనా నీ పక్షమున నిలబడినవాడు సర్వశక్తికలిగిన దేవుడు. ఆయనతో స్నేహం చేస్తే ఆయన నీకు దేవునిగా కాదు నీకు స్నేహితునిగా నీ దగ్గరకి వస్తాడు. నీతో ఉండి నీ సమస్యలను పంచుకొని, నీ గుండెల్లో గూడుకట్టిన వేధన, దు:ఖాన్ని తొలగిస్తాడు. ఆయన నీకు స్నేహితునిగా ఉన్నప్పుడు లోకసంబంధమైనవేమియు కన్పించకూడదు. ప్రభువే నీకు సర్వంగా, ఊపిరిగా మారిపోవాలి అప్పుడు ప్రభుకోసమే నీవు పరుగెత్తుతావు. లోకాన్ని స్నేహం చేస్తే లోకంలోకం అంటూ పరుగెత్తుతావు.

ఆయన భూమి ఆకాశములను సృష్టించినవాడు, నీకు ప్రాణమిచ్చినవాడు, నిన్ను నడిపిస్తున్నవాడు, నీ గుండెను నిమిషానికి 72సార్లు కొట్టుకునేవిధంగా చేసినవాడు. సృష్టికర్తయైన దేవునియొక్క స్నేహం కావాలంటే నీవు ఈ లోకంలో విడిచిపెట్టే కార్యక్రమాలు విడిచిపెట్టి ఆయన స్నేహాన్ని కోరుకో ప్రభువునిన్ను అంగీకరించి నిన్ను స్నేహితునిగా మార్చుకుంటాడు. అలాగున దేవునికి స్నేహితులుగా మారుదురుగాక ! ఆమేన్.

## సాక్ష్యము

## శాపములో నుండి ఆశీర్వాదములోనికి

నా పేరు కొర్నేలి (గంగాధర్) గ్రామము ముజ్గి ఆదిలాబాద్ జిల్లా. మాది విగ్రహారాధన చేసే కుటుంబము. రాత్రిపూట డ్రామాలు, కథలు, నాటికలు వేసే పాండవల కులానికి చెందినవారము. అమ్మ నాన్న ఆటలు, డ్రామాలు ఆడేవారు నేనుకూడ డ్రామాలు వేసేవాన్ని కొంతకాలానికి నాన్న మరణించాడు.

మొదట మా ఇంటిలో మా అమ్మ దేవున్ని విశ్వసించింది. కాని నేను నా కుటుంబం 2012 సం॥వరకు డ్రామాలు వేస్తూనే వున్నాము. మందిరానికి వెళ్ళేవారము కాదు.

నా భార్య ఆరోగ్యం బాగాలేదు. అనేక హస్పిటల్స్ చుట్టూ తిరిగాము అది మనుష్యులకే అర్ధం కాని రోగము. చివరకు అది ఒక చేతబడిక్రియ అని తెలిసింది. ఆరోగ్యం కోసం అనేక మాత్రికుల దగ్గరకు, పూజారుల దగ్గరకు తీసుకువెళ్లాము. అయినా ఫలితమేమి లేకపోయింది. ఒకరోజు రాత్రి అందరం పడుకొనివున్నాము. తర్వాత ఎవరోవచ్చి తనను లేపి నాతో రమ్మని నా భార్యకు చెప్తున్నారు. అదివిన్న నా భార్య తనకు తానే అతను వచ్చాడు నన్ను రమ్మని అంటున్నారు వెళ్తాను అని వెళ్తుంది. నేను ఆమెను అలాగే నిలబెట్టి మా అమ్మను నిద్రలోనుండి లేపాము. మా అమ్మ చక్కగా దేవుని మందిరానికి వెళ్ళేది గనుక ఆమెదగ్గర ప్రార్ధనతైలపు బాటల్ ఉన్నది. గనుక తైలమును తనకు రాసినప్పుడు కొద్దిసేపు బాగానే ఉన్నది మరల లేచి వెళ్తుంది. అయితే నేను అమ్మ చాలా భయపడిపోయాము. ఇంకా మా వూరిలో దేవుని నమ్మిన బిడ్డలు ఉన్నారు. ఆ రాత్రి వారిదగ్గరకు తీసుకువెళ్లి అందరు కలసి ప్రార్థించారు. ఆ రాత్రి బాగానే ఉన్నది. మరుసటిరోజు ఉదయం ఆదివారం అమ్మ వెళ్ళే నిస్సీ ప్రార్థనమందిరానికి తీసుకువచ్చాము. దైవసేవకులు ప్రార్థించగానే చేతబడినుండి సంపూర్ణంగా నా భార్య విడుదల పొందుకున్నది. నా భార్య 2011సం॥లో యేసుప్రభువును స్వరక్షకునిగా అంగీకరించింది. నేను మాత్రం చాలా త్రాగుబోతును. ఒక్క నెలలో చాలా రూపాయలు త్రాగడానికి ఖర్చుచేసేవాన్ని. మా అమ్మ ఒక రోజు నేను ఇంట్లో ఉండాలంటే నీవు త్రాగుడు మానివేస్తేనే ఉంటాను, లేకపోతే ఎక్కడికైనా వెళ్లి బ్రతుకుతానని ఖరాఖండీగా చెప్పింది. నాకు మా అమ్మంటే ప్రాణం. నేను అన్నాను మరి ఇంత త్వరగా? నేను త్రాగుడు విడిచి పెట్టలేను అని అంటే అమ్మ చెప్పింది నీవు నాతో మందిరానికి రమ్మని చెప్పింది. అందుకు నేను మందిరానికి వెళ్లడం ప్రారంభించాను. దేవుడు వాక్యంద్వారా నాతో మాట్లాడాడు. ఆ మాటలు నన్ను నా పాపాల నిమిత్తమై పశ్చాత్తాపములోనికి నడిపించినాయి. అలా నేను రక్షింపబడ్డాను.

రక్షింపబడిన తర్వాత దేవుడు నూతనమైన జీవితములో నన్ను నడిపించుచున్నాడు. నా పాత జీవితంలో నేను అనేకమైన అప్పులలో కూరుకుపోయి వున్నాను. అయితే దేవుడు అద్భుతంగా నా అప్పులనుండి విడుదలనిచ్చాడు. ఇలా దేవుడు ఎక్కడో ఏ విగ్రహారాధన శాపములో, త్రాగుబోతుల మధ్యలో, డ్రామావేసేవారి మధ్యలో, పొర్లాడుతూ ఉండవలసిన నన్ను దేవుడు ప్రత్యేకించి తన అమూల్యమైన రక్షణను ఇచ్చి శాపగ్రస్తమైన నా జీవితాన్ని ఆశీర్వాదకరముగా మార్చాడు. నన్ను రక్షించిన దేవునికి వందనాలు. దేవుడు నా చిన్న సాక్ష్యాన్ని దీవించునుగాకా. ఆమేన్.

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా NEW
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. నీకురాజుఎవరు ?

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2 .పరిశుద్ధత గుర్చి దర్శనము
3 .రమ్యమైన గుడారము
4 .దహించు అగ్ని
5 .ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21.జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం. మా అడ్రస్ ...


**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal, Adilabad. 504106**
**Phone:08734-240147, 9390011485**


---

*మీ ప్రార్ధనా అవసరతలకొరకు సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు-*

# 08734-240147

**ఈ పరిచర్య నిమిత్తం**

**కానుకలను, చెక్కులను, డిడిలను ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు.**

M.Jayaraj SBI- Branch: Nirmal A/c No: 31665876753

పరిశుద్ధాత్మ దేవుని అధ్యక్షతన

నిస్సీ మినిస్ట్రీస్ ఆధ్వర్యములో ప్రారంభించబడుతున్న

# బైబిల్ సెమినార్

తేదీలు:

2016 జూలై 1వ తేదీ (శుక్రవారము) నుండి

జూలై 30వ తేదీ (శనివారము) మధ్యాహ్నం వరకు

***స్థలము:***

## నిస్సీ మినిస్ట్రీస్ చర్చ్

శాస్త్రీనగర్, నిర్మల్

ఆదిలాబాద్ జిల్లా

## అర్హతలు

- దేవుని పిలుపు, దర్శనం కలిగినవారు
- ఆత్మలపట్ల భారం, సేవచేయాలనే ఆసక్తి గలవారు
- మారుమనస్సు అనుభవము కలిగినవారు
- బైబిల్ చదవడం, వ్రాయడం తెలిసినవారు
- 18 సం॥లు పైబడిన స్త్రీ, పురుషులందరూ అర్హులే

ఈ బైబిల్ సెమినార్‌లో పాల్గొనదలచినవారు

## దయచేసి గమనించండి!

1. దేశవిదేశాలలో వాడబడుతున్న గొప్ప దైవజనుల ద్వారా ఈ తరగతులు నిర్వహించబడును.
2. సదస్సులో పాల్గొనేవారు మొదటిరోజు ఉదయం 9గం॥ల లోపు ఈ సదస్సులో చేరవలయును.
3. ఈ సదస్సులో పాల్గొనే ప్రతి ఒక్కరు అన్ని తరగతులకు హాజరు కావలయును. అన్ని సెక్షన్స్‌కు హాజరైనవారికి మాత్రమే సర్టిఫికేట్స్ ఇవ్వబడును
4. సదస్సు చివరిలో పరీక్ష నిర్వహించబడును. గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులు ఇవ్వబడును.
5. సంఘకాపరులైతే శనివారము వెళ్ళి ఆరాధన అనంతరం తిరిగి హాజరు కావలెను.
6. బైబిల్, నోట్‌బుక్, పెన్ను, బెడ్‌షిట్, దుస్తులు కావలసిన వస్తువులను తీసుకొనిరావలయును
7. సామాన్య ఉచితవసతి కల్పించబడును
8. టిఫిన్, మధ్యాహ్నభోజనం మరియు రాత్రి భోజనం సదుపాయాలు కలవు
9. దయచేసి పిల్లలను ఈ సదస్సులోనికి తీసికొని రావలదు.
10. రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 500/- అప్లికేషన్ ఫారమ్‌తో పాటు చెల్లించవలెను.
11. అప్లికేషన్స్ స్వకరించడానికి చివరితేదీ జూన్ 20.
12. పూర్తి చేసిన అప్లికేషన్ ఫారమ్‌ను ఈ క్రింది అడ్రస్సుకు పంపించవలెను. నిస్సీ మినిస్ట్రీస్, H No:1-3-132/a6 శాస్త్రీనగర్, నిర్మల్, జిల్లా:ఆదిలాబాద్, పిన్ : 504106.
13. వివరములకు సంప్రదించవలసిన మా ఫోన్ నంబర్స్ : 8374951971, 08734-240147

# నిస్సీ
# బైబిల్ సెమినార్

**దరఖాస్తు ఫారము**

పేరు:..........................................................................................

చిరునామా:..................................................................................

జిల్లా:..........................................................................................

వయస్సు:......................................................................................

మీ సంస్థ/సంఘంపేరు:.....................................................................

ఫోన్ నం:......................................................................................

**సంఘములో మీ స్థానం?**

(దయచేసి మీకు సంబందించిన బాక్సును టిక్ చేయండి)

- ☐ సంఘకాపరి
- ☐ సువార్తికులు
- ☐ బైబిల్ స్కూల్ టీచర్
- ☐ సంఘపెద్ద
- ☐ విశ్వాసి

**NISSI**

# Bible Seminar

Application form

Name:.............................................................................

Address:..........................................................................

Dist:...............................................................................

Age:...............................................................................

Name of the Church/Organigation:.........................................

Ph No:............................................................................

## Position in church

**Please tick the following**

- ☐ **Pastor**
- ☐ **Sunday school teacher**
- ☐ **Believer**
- ☐ **Evangelists**
- ☐ **Elder of the church**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్, ఆదిలాబాద్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www. nissi ministries.org

Email ID: nissi.ministries@yahoo.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106**

**Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106**